ప్రజాశక్తి






నూతన సంవత్సరం సందర్భంగా లేపాక్షి ఆలయంలో పర్యాటకుల సందడి

అటకెక్కిన డిఎఫ్ఓఆర్ఎల్ ప్రాజెక్టు

◆ ప్రారంభం కాని పనులు
◆ హడావుడితోనే సరి
◆ రైతులకు చేకూరని లబ్ధి



ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

జిల్లాలో సాగులో ఉన్న ఉద్యానవన పంటలు, వేరుశనగ పంటకు అదనపు విలువ కల్పించే ఉద్దేశంతో డిఎఫ్ఆర్ఎల్ సంస్థ ముందుకొచ్చింది. జిల్లాలో పండే టమోటా, బత్తాయి పంటల నుంచి ఇతర ఉత్పత్తులు తయారు చేసి రైతుకు అదనపు ఆదాయం అందే విధంగా చూస్తామని ప్రకటించింది. ఈ మేరకు 2020 సంవత్సరంలో డీఎఫ్ఆర్ఎల్ అధికారులు జిల్లాలో పర్యటించారు. ప్రయోగాత్మకంగా మూడు ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా టమోటా ప్రాసెసింగ్ పరిశ్రమ ఉంది. టమోటా కెచప్, టమోటా పొడి చేసి విక్రయాలు చేసే సాంకేతిక పరిజ్ఞానం అందిస్తుంది. అదే విధంగా బత్తాయి, వేరుశనగ వాల్యూ ఎడిషన్ చేయడం ద్వారా రైతు ఆదాయం పెంచొచ్చని సూచించింది. అందుకు అనుగుణంగానే జిల్లాలోపై మూడు పంటలు అత్యధిక విస్తీర్ణంలో పండుతున్నాయి. ఈ హడావుడి అంతా మూణ్నాళ్ల ముచ్చటగా సాగింది. ఇప్పటికీ ఆ ప్రకటన వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకున్న వారు లేరు. ధరలేక పంటను రైతులు రోడ్డుపై పారబోసే పరిస్థితి ఏర్పాడుతోంది. ఇప్పటికైన పాలకులు పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు. పంటలకు వాల్యూయాడెడ్ పరిశ్రమలు స్థానికంగా వస్తే రైతుకు ప్రయోజనం కలుగుతుందంటున్నారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలి చంద్రశేఖర్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి.



రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలంటే స్థానికంగా.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలి. ఆ విధంగా వచ్చేందుకు ప్రభుత్వ సహకారం అందివ్వాలి. ప్రధానంగా జిల్లా ఉద్యానవన పంటలకు రావాల్సి ఉంది . ఈ పంటలకు ఒక్కోసారి ధర లేక రైతులు పొలాల్లోనే పంటను వదిలేసే పరిస్థితి ఉంటుంది. హార్టికల్చర్ హబ్‌లు అని ప్రకటనలు కాకుండా చిత్తశుద్ధితో ప్రభుత్వాలు వాటి ఏర్పాటుకు కృషి చేయాలి.

రైతుల శనగలను అమ్మేసిన

బిజెపి నేతపై చర్యలు తీసుకోండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప



ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గిడ్డంగుల్లో దాచుకున్న రైతుల శనగలను అక్రమంగా అమ్మేసిన బిజెపి నాయకుడు సందిరెడ్డి నారాయణ స్వామి, అతని కుమారున్ని వెంటనే అరెస్టు చేసి, ధాన్యం కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని సిపిఎం జిల్లా కమిటీ కలెక్టర్, ఎస్‌పిలను కోరింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురం జిల్లా బీజేపీ నేత సందిరెడ్డి నారాయణ స్వామి, అతని కుమారుడు కర్నూలు జిల్లాలో రైతుల గోడౌన్‌లో నిల్వ ఉంచిన శనగలను అమ్మేసుకుని రూ.20 కోట్ల దోపిడీ చేశారన్నారు. విడపనకల్లు మండలం డొనేకల్లుకు చెందిన బీజేపీ నేత సందిరెడ్డి నారాయణస్వామి కర్నూలు జిల్లా చిప్పగిరిలో మారుతి వేర్‌హౌస్ గోడౌన్ అద్దెకు తీసుకుని అక్కడ అనంతపురం జిల్లా వజ్రకరూర్, విడపనకల్లు, ఉరవకొండ, గుంతకల్లుతో పాటు కర్నూల్ జిల్లాకు చెందిన చిప్పగిరి, అలూరు, ఆస్పరి మండలాలకు చెందిన రైతులు పండించిన శనగలను తన గోడౌన్లో నిల్వ చేసుకున్నారన్నారు. ఇలా నిల్వ చేసిన శనగలను బిజెపి నాయకుడు, ఆయన కుమారుడు అక్రమంగా విక్రయించి డబ్బులు కాజేశారన్నారు. రైతులు అడిగితే కళ్లబొల్లి మాటలు చెప్పి తప్పించుకున్నాడని తెలిపారు. ఈ మోసంపై రైతులు గట్టిగా నిలదీయడంతో అసలు విషయం బహిర్గతం అయ్యిందన్నారు. వందలాది రైతుల నుంచి రూ.20 కోట్లకుపైగా విలువైన శనగలు నారాయణస్వామి విక్రయించినట్టు తెలుస్తోందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు తెలియకుండానే వంటను అమ్మి సొమ్ము చేసుకున్న బీజేపీ నాయకుడుపై ఆ పార్టీ వైఖరి ఏమిటన్న విషయాన్ని మంత్రి సత్యకుమార్ తెలియజేయాలన్నారు. బిజెపి నాయకుడు అమ్ముకున్న సొమ్మును రికవరీ చేసి రైతులకు ఇప్పించేలా మంత్రి సత్యకుమార్ చొరవ చూపాలన్నారు. జిల్లాకు చెందిన వజ్రకరూర్, విడపనకల్లు, ఉరవకొండ, గుంతకల్లు మండలాలకు చెందిన రైతుల వివరాలను కలెక్టర్ సేకరించి వారికి న్యాయం జరిగిలే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో న్యాయం జరిగేలా సిపిఎం బాధిత రైతుల పక్షాన పోరాటం చేస్తుంది.

రైతులను అన్యాయం చేసిన బిజెపి నేతలను వెంటనే అరెస్టు చేసి అన్నదాతలకు న్యాయం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిలు ప్రకటనలో డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ పూర్వ నాయకులకు

ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 5,6,7,8 తేదీల్లో కాకినాడలో స్వర్ణోత్సవ మహాసభలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో జిల్లా నాయకులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పూర్వపు నాయకులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం అనంతపురంలో నిర్వహించారు. ఇమామ్ సాహెబ్, టి.ఈశ్వరయ్య, రామచంద్రారెడ్డి, సాయినాథ్ బాబు, నాగేంద్రబాబు, ఓబులేసు, రామకృష్ణ, సి.ఈశ్వరయ్య, భాస్కర్, వేణుగోపాల్ రెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వపు నాయకులు మాట్లాడుతూ యుటిఎఫ్ అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన రాయితీలు, వసతులు, ఆర్థికపరమైన అంశాలను సాధించగలిగిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవసరమైన సమయాల్లో అండగా నిలవడంలో ముందున్న సంఘం అని కొనియాడారు. అప్రెంటిస్ రద్దు, పిఆర్‌సి విషయంలో ఉపాధ్యాయుల హక్కులు కాపాడడంలో యుటిఎఫ్ ముందుండి పోరాటాలు చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంలో అనేక ఉద్యమాలు చేసిందన్నారు. గత నాయకుల స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేసి రాబోయే రోజుల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు అండుగా యుటిఎఫ్ నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షులు రామప్ప, సరళ, జిల్లా కార్యదర్శులు ప్రమీల, సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ చంద్రమోహన్, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ నాగేంద్ర ఆడిట్ కమిటీ సభ్యులు రాజశేఖర్ గంగాధర్ వివిధ మండలాల నాయకులు లక్ష్మీదేవి, చంద్రారెడ్డి, వెంకట నాయుడు వీరేశ్వరాచారి, మహమ్మద్ గౌస్, ఇక్బాల్, కొండప్ప, సిద్దన్న, ఓబుళపతి, శ్రీరాములు, రామచంద్ర, దస్తగిరి పాల్గొన్నారు.



పూర్వపు యుటిఎఫ్ నాయకులను సత్కరిస్తున్న ప్రస్తుత నాయకులు

ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యా బోధన

◆ విద్యార్థినులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలి ◆ కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్



విద్యార్థినులకు స్వయంగా బిపి పరీక్షలు చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-యాడికి

బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించేలా మెరుగైన విద్యా బోధన అందించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మండల విద్యాధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం యాడికి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ ప్రసాద్ బాబు, డిఎంహెచ్ఓ డా॥ఈబి.దేవితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి బాలికల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం వైద్యులతో బాలికల ఆరోగ్య స్థితిగతులను గురించి ఆరాతీశారు. క్రమంతప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టులోనూ నైపుణ్యం సాధించేలా విద్యార్థినులకు ఉత్తమ బోధన అందించాలని అధ్యాపకులకు సూచించారు. ప్రతి ఒక్కరూ పాఠాలు చక్కగా చదువుకునేలా వారిని టీచర్లు ప్రోత్సహించాలన్నారు. విద్యతోపాటు క్రీడలపట్ల కూడా ఆసక్తిని పెంపొందించాలన్నారు. అనంతరం అధ్యాపక బందంతో ప్రత్యేకంగా సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా హెల్త్ చెక్ అప్‌లు నిర్వహించేలా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని డిఎంహెచ్ఓ, డిఇఓలను ఆదేశించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి అవసరమయ్యే వాటిపై ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఏవో నాగేశ్వర్ రెడ్డి, యాడికి పిహెచ్‌సి డాక్టర్ పరమేశ్వర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె.నిర్మల, సూపర్‌వైజర్ షబ్బీర్, తాడిపత్రి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపిహెచ్ఇఓ లక్ష్మన్న, పిహెచ్‌డబ్ల్యు సుమతి, పాల్గొన్నారు.

పలు సమస్యలపై టిడిపి నాయకుల వినతి

టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. రాయలచెరువు చెరువులోని మట్టిని రైతుల పొలాలకు తోలుకునేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. యాడికి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. యాడికి, రాయలచెరువు గ్రామాల్లో నిలిచిన పిహెచ్‌సి ఆసుపత్రుల పనులను వెంటనే చేపట్టాలన్నారు. యాడికి హాస్పిటల్‌లో వైద్యుల కొరతను తీర్చాలన్నారు. వీటితో పాటు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, రాయలచెరువు మాజీ సర్పంచి గోపాల్ నాయుడు, చలమా రెడ్డి, నెట్టికంటయ్య, మదమంచి రాఘవ, నరేంద్ర బాబు, రాజేష్, పిన్నేపల్లి సూర్యనారాయణ, పిన్నేపల్లి ఆయకట్టు ఛైర్మన్ విశ్వేశ్వర రావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ పట్టణంలో మరో 30 ఏళ్ల తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు చేపడుతు న్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జల జీవన్ మిషన్ కింద రూ. 21,54, 80,000 అంచనా వ్యయంతో మండలంలోని 27 గ్రామాలకు తాగునీరు అందించే కార్యక్రమానికి బుధవారం మంత్రి పట్టణంలోని గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్(డీఈఈ) కార్యాలయంలో భూమిపూజ చేశారు. ముందుగా మంత్రి కేశవ్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పిఎబిఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండకు నీరు తీసుకొస్తున్నామని, దానికి సంబంధించిన పైపులైన్ సిద్ధమైందని, ఇప్పుడు ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి నీరు తీసుకొస్తున్నామన్నారు. దీంతో చాలా వరకూ సమస్య తీరుతుందన్నారు. పట్టణానికి మరో 30 ఏళ్ల నీటి సమస్య రాకుండా మరిన్ని ప్రణాళికలు చేపడుతున్నామని, వాటన్నిం టినీ పూర్తి చేసి ఉరవకొండ ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ ప్రాంత మహిళలు, యువకులు, రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తాగు, సాగునీటి కోసం ప్రయత్నాలు నిరంతరం కనసాగుతూనే ఉంటాయన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం జల జీవన్ మిషన్ కింద అతి తక్కువ నిధులు కేటాయించిందని, ఉత్తుత్తి టెండర్లు పిలిచారన్నారు. ఎవరు పని చేసే నాయకుడు, ఎవరు ప్రచారం చేసుకునే నాయకులు అని ప్రజలే గుర్తిస్తారన్నారు. ఇప్పటికే నింబగల్లు నుంచి ఇస్తున్న నీటిని తాము వచ్చిన తర్వాత మరింత మెరుగుపరిచామని, అయినా ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ఓ వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్ట్‌ను తయారు చేస్తున్నామన్నారు. ఇప్పుడు తాత్కాలికంగా ఉరవకొండ పట్టణం, హావళిగి, వజ్రకరూరు, లాంటి ప్రధాన గ్రామాలకు వెంటనే నీరు సరఫరా చేస్తున్నామన్నారు. ఉరవకొండ పట్టణానికి శాశ్వతంగా తాగునీటి సమస్యను దూరం చేయడానికి డీటెయిల్‌గా ప్రాజెక్ట్ సిద్ధం చేస్తున్నామని, దానికి కూడా తొందరలోనే అనుమతులు తీసుకొని పనులు ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఉరవకొండ ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ అంజుమన్ షఫ్రీన్, ఏఈ ఐజయ్య, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపిడిఓ రవిప్రసాద్, పిఆర్ డీఈ మహమ్మద్ రసూల్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయ కులు పాల్గొన్నారు.



భూమిపూజ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

కురుబలు ఐకమత్యంతో రాణించాలి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

కురుబ సామాజిక వర్గం ప్రజలు ఐకమత్యంగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించాలని కురుబ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మంజునాథ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని రేవణ సిద్దేశ్వర ఆలయంలో బుధవారం కురుబ సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయులు మంజునాథ్‌ను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక బహూకరించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి కరేగౌడ మంజునాథ్‌ను కూటమి ప్రభుత్వం కురుబ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా నియమించింది. మంజునాథ్ మాట్లాడుతూ కురుబ సామాజిక వర్గానికి అండగా ఉంటానని, సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాయదుర్గంలో భక్త కనకదాసు జయంతిని నిర్వహించాలని నిర్ణయించారు. పట్టణంలో భక్త కనకదాసు కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించేలా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. భక్త కనకదాసు-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్యాలెండర్ దాతలు కృష్ణమీన, హనుమంతులను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో కురుబ సంఘం అధ్యక్షులు గురుమల్ రాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు లక్ష్మన్న, కనకదాసు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మన్న, పాండురంగ, ఈశ్వరప్ప, ప్రకాష్, కౌన్సిలర్ ప్రశాంతి, శ్యామల, కురుబ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కురుబ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మంజునాథ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోటి ఆశలతో...

సరి'కొత్త'గా..!



మంత్రి కేశవ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే దగ్గుబాటి, వెంకటశివుడు యాదవ్

◆ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
◆ ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి
◆ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. కోటి ఆశలతో సరి'కొత్త' ఆకాంక్షలతో ప్రజలు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి 2024కి టాటా చెప్పి 2025కు స్వాగతం పలికారు. బుధవారం ఉదయం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి తోటి మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజకీయ పార్టీ నాయకుల నివాసాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. అధికారులు కూడా వారి ఉన్నత శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం అధికారులు, ప్రజలు, సందర్శకులతో కిక్కిరిసింది.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం అర్ధరాత్రే యువత వేడుకలను చేసుకుంది. కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బుధవారం ఉదయం మిత్రులు, బంధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకుల ఇళ్ల వద్ద ఆయా పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులుదీరారు. దీంతో వారి ఇళ్ల వద్ద సందడి నెలకొంది. అనంతపురం, శ్రీసత్యసాయి కలెక్టరేట్లు పెద్ద సంఖ్యలో అధికారులు, ప్రజలతో నిండిపోయింది. అనంతపురం కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్‌లను పలువురు అధికారులు, రాజాకీయ పార్టీలు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అందరు ఎమ్మెల్యేల నివాసాల వద్ద వారి అభిమానుల కోలాహలం కన్పించింది. ఇతర రాజకీయ పార్టీల నాయకుల ఇళ్ల వద్ద కూడా అదే సందడి కన్పించింది. తమ అభిమాన నేతలకు పూలబొకేలు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా ఎల్‌కెపిలో నిర్వహించిన కార్యక్రమంలో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

గూగూడు కుల్లాయిస్వామి ఆలయ పునర్నిర్మాణానికి

రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు : ఈవో

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని గూగూడు గ్రామంలో వెలసిన కుళ్లాయిస్వామి ఆలయాన్ని రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో పునర్నిర్మాణానికి తిరుపతి ఆర్‌జెసికి ప్రతిపాదనలు పంపినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ తెలిపారు. ఆమె మాట్లాడుతూ గూగూడులో కుళ్లాయిస్వామి ఆలయం నిర్మించి వందేళ్లు కావడంతో శిథిలావస్థకు చేరుకుందన్నారు. ప్రస్తుతం దేవస్థానం ఉన్న స్థలంలోనే నూతన దేవస్థానాన్ని రాతి కట్టడంతో నిర్మించడానికి అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ దేవస్థానం నిర్మాణానికి విరాళం ఇచ్చే దాతలకు పన్ను మినహాయింపు ఉంటుందన్నారు. గతంలో కూడా సమీప గృహాలను తొలగించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఆర్‌డిఓ స్థాయి అధికారి గ్రామ పెద్దలు, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించారన్నారు. గ్రామస్తుల నుంచి పూర్తిస్థాయిలో స్పందన రాకపోవడంతో గూగూడు గ్రామ అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. రాష్ట్రంలోనే మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ప్రాంతం గూగూడు. బ్రహ్మోత్సవాల సమ యంలో కుళ్లాయిస్వామి దర్శనార్థం భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి వస్తారు. కుళ్లాయిస్వామికి ఏటా భక్తులు సమర్పించిన కానుకల ద్వారా కోటి రూపాయలు పైగా ఆదాయం వస్తుంది. అయినా ఆలయ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనేలా ఉంది. ఇక బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల కు సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే కల్పిస్తున్నారు. కుళ్లాయి స్వామి దర్శనార్థం వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు గూగూడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీలు ఇవ్వడం పరిపాటిగా మారిపోయింది. ప్రస్తుతం రూ. 3 కోట్లతో కుళ్లాయిస్వామి ఆలయ పునర్నిర్మాణం అంశం కూడా ఇలాగే మరుగున పడిపోతుందా లేక ప్రస్తుత ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రత్యేక చొరవ తీసుకొని నూతన ఆలయ నిర్మాణానికి కృషి చేసి గూగూడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మొత్తానికి మరో ఆరు నెలల్లో గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి ఆ లోపు పనులు ప్రారంభమవుతాయా లేదో వేచి చూడాలి.

హెచ్ఎల్సీ సాగునీరు విడుదల

ప్రజాశక్తి-పుట్లూరు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని సుబ్బరాయసాగర్ నుంచి 29వ డిస్ట్రిబ్యూటరీ కాలువకు హెచ్ఎల్‌సి నీటిని విడుదల చేశారు. ఈ నీరు యల్లనూరు మండలంలోని బోపేపల్లి చెరువుకి చేరుతుంది. నీటి విడుదల పట్ల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, 29వ కాలువ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌నాయుడు, నాయకులు నాగేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రవీంద్రనాయుడు, వేణు, హరి, పాల్గొన్నారు.

వాహనానికి నిప్పు

కాలిన పత్తి పంట

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని లక్షుంపల్లిలో హుస్సేన్‌పీరాకు చెందిన ద్విచక్ర వాహనానికి మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దగ్ధమైనట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. హుస్సేన్‌పీరా తన ఇంటి వద్ద వాహనాన్ని ఉంచగా పక్కనే రైతు చిన్నగురప్ప 5 క్వింటాళ్ల పత్తిపంటను నిల్వ ఉంచి వాటిపై పట్ట కప్పి ఉంచారు. రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అటు సంచరిస్తూ బైక్‌కు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి పక్కనే ఉన్న పత్తిపంట నిల్వలకూ వ్యాపించాయి. దీంతో బైక్‌తో పాటు పత్తి దిగుబడి కూడా కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. తమను ఆర్థికంగా నష్టపరిచేలా కొందరు ఇలా చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు బుధవారం ఎస్ఐకి ఫిర్యాదు చేయగా ఆయన విచారణ చేపట్టారు.



దగ్ధమైన వాహనం, పత్తిబేళ్లు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ప్రభుత్వ విప్ కాలవకు పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలవ కేక్ కట్ చేశారు. పలువురు కాలవకు మొక్కలు, నోటు పుస్తకాలు, పెన్ను లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద ఆ పార్టీ మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మెట్టుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తన కార్యాలయం వద్ద అనేకమంది ప్రజాప్రతినిధులు కాపును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణీ చేశారు. అన్ని శిబిరాల్లో ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నిచోట్లా వచ్చిన ప్రజలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప నివాసం వద్ద మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్, వైసిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి నివాసం వద్ద కూడా నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులతో సందడి నెలకొంది.

ఎంపి అంబికాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

పామిడి : మండల వ్యాప్తంగా బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మండలంలోని నీలూరు గ్రామ టిడిపి నాయకులు అనంతపురం వెళ్లి ఎంపి అంబికా లక్ష్మీనారాయణ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఎంపి అంబికా ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో నీలూరు గ్రామ బూత్ కన్వీనర్ రామాంజనేయులు, స్టోర్ డీలర్ రంజిత్ కుమార్, రాజకుళ్లాయప్ప, గంగవర్ధన్, నీలూరు స్కూల్ ఛైర్మన్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

'అనంత'కు మాజీ ఎంపి శుభాకాంక్షలు

అనంతపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని అనంతకు శుభాకాంక్షలు తెలిపారు. పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంత మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఎల్‌కెపిలో అలరించిన చిన్నారుల నృత్యాలు

ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని నగరంలోని లలితకళా పరిషత్‌లో డ్యాన్స్ మాస్టర్స్ నేతృత్వంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు పలు సినీ పాటలకు నృత్యాలు చేసి చూపరులను అలరించారు. కార్యక్రమంలో ఎల్‌కెపి కార్యదర్శి పద్మజ, ఉపాధ్యక్షులు రామగోవిందు, నారాయణస్వామి, రాజకుళ్లాయప్ప, శివశంకర్, సోమిరెడ్డి, వెంకటరామిరెడ్డి, అస్లాం బాషా, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేశవ్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

అనంతపురం రూరల్ : రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసు లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దగ్గుపాటి నగరంలోని పయ్యావుల, కాలవ ఇళ్లకు వెళ్లి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారితో పలు అంశాలపై చర్చించారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి శుభాకాంక్షల వెల్లువ

శింగనమల : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం అనంతపురం నగరంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తండోపతండాలుగా తరలి వెళ్లి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, సీనియర్ నాయకురాలు వండారు లీలావతిని గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సౌత్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ వైస్ ఛైర్మన్ చంద్రాయుడు, దాసరి గంగాధర్, రామకృష్ణ, కుళ్లాయప్ప, గుర్రం లక్ష్మీనారాయణ, బాలరాజు, ఎపి నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, చిన్న ఆంజనేయులు, చల్లా నాగరాజు, బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, చలమయ్య, బెస్త నారాయణస్వామి, కాయల సురేష్‌యాదవ్, ఆకులేడు మల్లికార్జున, డేరంగుల శంకరయ్య, రంగస్వామి, దండు ప్రకాష్, తరిమెల పుల్లయ్య, శీనానాయక్, నరసింహనాయక్, సోమప్ప, ముని, వెంకటప్ప, తాడిమర్రి సురేంద్ర, ప్రసాద్ ఉన్నారు.

> జిల్లా వ్యాప్తంగా బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర(2025) వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారికి పూలబొకేలు, శాలువాలు, నోట్ బుక్కులు, పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఇళ్ల వద్ద విందు భోజనాలు ఏర్పాటు చేశారు.



ఎంపి అంబికాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నీలూరు టిడిపి నేతలు

ఎమ్మెల్యేలను కలిసిన డేగల కృష్ణమూర్తి

టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్. రాజు, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బండారు నీలావతి, శింగనమల ద్వి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డిలను కలిసి పూలబొకేలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిని కలిసిన వారిలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, నాయకులు మాసూల చంద్రమోహన్, నిట్టూరి శివాజీ, ఓబుళపతి, కె.పెద్దన్న, నరేంద్రకుమార్ యాదవ్, వడ్డే రామకృష్ణ, రాజు, చంద్రాయుడు, నారాయణ స్వామి, కేశవాచారి, మల్లికార్జున, శివయ్య, డేగల కిరణ్, డేగల హరీష్, తరిమెల చిరంజీవి, నాగేంద్ర, గణేష్, ఓంనాథ్, వెంకటేశు, బాలిరెడ్డి, నల్లరెడ్డి, బండి ఎర్రిస్వామి, ఓబులేసు, ఓబయ్య, కురుబ ఓబుళపతి, వడ్డే రామాంజనేయులు, లక్ష్మీనాథ్, ఎం.ఎర్రిస్వామి, రాచేపల్లి శ్రీనాథ్, అంజి, ఓబయ్య, నాగేంద్ర, వెంకటేష్, చాకలి శంకర్, గణేష్ ఉన్నారు.

ఆలూరు సాంబశివారెడ్డి నివాసం వద్ద..

అనంతపురంలో నియోజకవర్గ వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంబశివారెడ్డికి వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆలూరు సాంబశివరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, చాగంటి గురుమూర్తిరెడ్డి, బొమ్మన గోపాల్‌రెడ్డి, గార్లదిన్నె నరేందర్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, వీరాంజనేయులు, మల్లికార్జునరెడ్డి, లోలూరు ఎంపిటిసి ఎం.చెన్నకేశవులు, శ్రీనివాసులునాయక్, లక్ష్మీనారాయణరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నరసింహులు, పరంధామరెడ్డి, బికెఎస్ సర్పంచి పార్వతి, శ్రీనివాసులునాయక్, చింతకాయల నాగన్న, బండి లలిత తదితరులు పాల్గొన్నారు

మాజీ మంత్రి శైలజనాథ్‌కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

నార్పల : మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్‌కు శింగనమల, నార్పల, బుక్కరాయసముద్రం, పుట్లూరు, యల్లనూరు, గార్లదిన్నె మండలాల నుంచి నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలి వెళ్లి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు సైతం శైలజనాథ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్‌కుమార్ (బాబు) మండల ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల నుంచి టిడిపి కార్యకర్తలు, అభిమానులు, రైతులు ఆకుల విజయ్‌కుమార్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు.

బొమ్మనహాల్ : మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ మునివేలు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు 2025 ఆంగ్ల నూతన సంవత్సరం సంతోషంగా సాగిపోవాలని ఆకాంక్షించారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయం, పశువైద్యశాల, పోలీస్ స్టేషన్, ఎంఆర్‌సిలో సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపి రంగయ్య

పుట్లూరు : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి వాతావ రణం నెలకొంది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీ, అనంత పురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణను మండల టిడిపి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులను కలిసిన వారిలో కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రామచంద్రనాయుడు, రామానాయుడు, తాజ్, పెద్దిరాజు, శివనారాయణరెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, ఓబుళాపురం ప్రసాద్, కడవకల్లు లింగమూర్తి, జిసి.పల్లి వెంకటనరసారెడ్డి, కులశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు ఉన్నారు.

గుత్తి : మండల వ్యాప్తంగా బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజా ప్రతినిధులు, నాయకులను కలిసిన కార్యకర్తలు పూలబొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా, ఎంపిపి జి.విశాలాక్షి, వైసిపి మండల కన్వీనర్ జి.గోవర్ధన్‌రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకె.చౌదరి, సామాజిక కార్యకర్త ఆముదాల గిరిధర్ ఇళ్ల వద్ద నూతన సంవత్సర శోభ కనిపించింది. కార్యకర్తలు బాణసంచా పేల్చారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు. ప్రజాప్రతినిధులు, నాయకులను కార్యకర్తలు, అభిమానులు శాలువా, పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

పామిడి : మండల వ్యాప్తంగా అన్ని చర్చిల్లో బుధవారం నూతన సంవత్సర ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాస్టర్ విశ్వమోహన్ క్రైస్తవులను ఉద్దేశించే ప్రసంగించారు. జీసస్ సంకీర్తన, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో చర్చి సెక్రటరీ పరదేశి విజయశేఖర్‌రాజు, వీరయ్య, అబ్రహం, జయరాజు, పిసి.రత్నరాజు, రవిరాజు, బుజ్జిబాబు, క్రిష్టఫర్ బాబు, రాజు, దేవదాసు, హోసన్న, అశోక్, ప్రసాద్, రజని, సువర్ణమ్మ, సుశీలమ్మ, ప్రిస్కిల్లా, రేచెల్, ప్రశాంతి, వాణి, మెర్సీ, భారతి, జ్యోతి, రమాదేవి, అంజలి, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.




నార్పలలో కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తున్న ఆకుల బాబు



ఎమ్మెల్యే శ్రావణిశ్రీని పూలమాలతో సన్మానిస్తున్న దండు శ్రీనివాసులు



ఆలూరు సాంబశివారెడ్డి ఇంట్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైసిపి నాయకులు



గుత్తిలో నాయకుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు



కళ్యాణదుర్గం ఆర్డీవో వసంతబాబుకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవన్, సంఘం నాయకులు

చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలో తోపుడుబండ్లు, ఆరుబయట ప్రదేశాల్లో కూరగాయలు, ఆకుకూరలు విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్న చిరు వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి అన్ని విధాలా ఆదుకోవాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మల్లికార్జున కోరారు. స్థానిక గవి మఠం ఆలయ ఆవరణ లో బుధవారం ఎఐటియుసి అనుబంధ చిరు వ్యాపారులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మల్లికార్జున మాట్లాడుతూ స్వశక్తితో జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులకు ప్రభుత్వం, అధికారులు అండగా నిలవాలన్నారు. కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు, సబ్సిడీ రుణాలు అందించాలని, రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై పోలీసుల వేధింపులు ఆపాలన్నారు. పట్టణంలో దాదాపు వంద మందికి పైగా చిరు వ్యాపారులు ఎండకు, వానకు వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, వీరందరికీ మార్కెట్ సదుపాయం కల్పించాలన్నారు. పంచాయతీ అధికారులు చిరు వ్యాపారుల నుంచి రుసుము వసూలు చేస్తున్నారే కానీ వారికి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించాలని చిరు వ్యాపారులకు అనువైన ప్రాంతంలో అన్ని సౌకర్యాలు కల్పించి మార్కెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, హనుమంతు, శ్రీసాయి కాయగూరల చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు అయ్యప్పరెడ్డి, ఉపాధ్యక్షులు ఓబులేసు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న చిరు వ్యాపారులు

నూతన కమిటీ ఎన్నిక

పట్టణంలో ఎఐటియుసి అనుబంధ శ్రీసాయి కాయగూరల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. అధ్యక్షులుగా అయ్యప్పరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఓబులేసు, కోశాధికారిగా మల్లన్న, గౌరవాధ్యక్షులుగా ఓబులేసు, సభ్యులుగా శాంతి, లక్ష్మీదేవి, నిమ్మకాయల మారెక్క, రఫిక్, ఎలమంచి గోపాల్, నారాయణస్వామి, లత్తవరం శ్రీరాములు, పెద్ద అంజనప్ప, చిన్న అంజన్నప్ప, నిమ్మకాయల వెంకటేశును ఎన్నుకున్నారు.



ఎపి పిఆర్‌టియు నగర అధ్యక్షురాలు ఉమాదేవిని సన్మానిస్తున్న నాయకులు

పిఆర్‌టియు ఎపి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని కార్యాలయంలో బుధవారం ఎంఇఒ ఈ.వెంకటస్వామి పిఆర్‌టియు ఎపి 2025-క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి.పురుషోత్తమరెడ్డి, ప్రధాన కార్య దర్శి జి.తిమ్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు ఎం.వెంకటశివారెడ్డి, అనంత పురం నగర అధ్యక్షులు జి.ఉమాదేవి, నగర ప్రధాన కార్యదర్శి లలిత, పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణారెడ్డి, పత్రికా సంపాదకుడు ఎ.కేశవరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రఘురామయ్య, సీనియర్ నాయకులు కేశవనాయుడు, రామ్మూర్తి, సి.రామకృష్ణారెడ్డి, జి.సుగుణకుమారి, బి.వేమారెడ్డి, కె.చంద్ర మోహన్‌రెడ్డి, జగన్నాథప్రసాద్, ధనుంజయ నాయుడు, యూసుఫ్, వెంకటనాయుడు, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వైబి.శ్రీనివాసులు, వెంకటేష్, చింతలరెడ్డి, మండల నాయకులు వసంతరెడ్డి, మారుతినాయుడు, నారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తిక్కయ్య, గోపాల్ పాల్గొన్నారు.

నగర అధ్యక్షురాలు ఉమాదేవికి సన్మానం

నగర అధ్యక్షురాలు జి.ఉమాదేవికి డాక్టరేట్, ఉత్తమ సమాజసేవ-2024 అవార్డు వచ్చిన సందర్భంగా ఆమెను పిఆర్‌టియు అనంతపురం జిల్లాశాఖ తరపున సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.పురుషోత్తమరెడ్డి, జి.తిమ్మారెడ్డి, ఎంఇఒ వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, కేశవనాయుడు, కేశవరెడ్డి, శివారెడ్డి, రామ్మూర్తి, యల్లప్ప పాల్గొన్నారు.

నియోజకవర్గ బీఎస్పీ నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-రాయదుర్గం

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పార్టీ కార్యా లయంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ ఏడాది ప్రజలందరికీ మంచి జరగాలని ఆశించారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ బీఎస్పీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జి.రామాంజనేయులు, పట్టణ అధ్యక్షులుగా శ్రీకాంత్, మండల కార్యదర్శిగా దాసరి రేణుక, కణేకల్లు మండల కార్యదర్శిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మల్లికార్జునను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందించారు. గత కమిటీని పూర్తిగా రద్దు చేసిన విషయం తెలిసిందే. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాల యానికి వచ్చి రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సభ్యులకు నియామక పత్రాలు ఇస్తున్న బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక



సమావేశమైన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-పామిడి

మండల భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు)అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సత్తార్ బాషా, బాబా ఫక్రుద్దీన్‌లను ఎన్నుకున్నారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో బుధవారం సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక మండల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 10 మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ చేతినిండా పని లేక భవన నిర్మాణ కార్మికులు అవస్థలు పడుతున్నందున సంక్షేమ బోర్డు ద్వారా మరిన్ని సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్, ఆనంద్, సుల్తాన్, మాబాషా, ముత్యాలు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎవరి ప్రయోజనాల కోసం గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్

నాలుగు దశాబ్దాలుగా హంద్రీనీవా అస్తవ్యస్తం.. రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలి.. జలసాధన సమితి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అట్టహాసంగా ప్రకటించిన గోదావరి-బనకచర్ల లింకు ప్రాజెక్టు ఎవరి ప్రయోజనాల కోసం తెరపైకి తెచ్చారో ప్రజలకు వివరించాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జలసాధన సమితి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జలసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చైతన్య గంగిరెడ్డి,నాయకులు, ఒపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు అట్టహాసంగా ప్రకటించిన గోదావరి-బనకచర్ల లింకు ప్రాజెక్టు అస్పష్టంగా, గందరగోళంగా ఉందని అన్నారు. 80 వేల కోట్ల రూపాయలతో పిపిపి పద్ధతిలో మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామంటూ బాబు చేసిన ప్రకటనపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. పిపిపి పద్ధతిలో సాగునీటి ప్రాజెక్టు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఎవరు వసూలు చేసుకుంటారు...? ఎవరి నుండి వసూలు చేస్తారు...? నీటిఛార్జీలు పెడతారా...?అని ప్రశ్నించారు. 'రాయలసీమకు నీటిని తీసుకుపోవడానికి అన్ని పార్టీలు అంగీకరించిన పోతిరెడ్డి పాడు వంటి ప్రాజెక్టు తో పాటు నాలుగు దశాబ్దాల కిందట ప్రారంభించిన హంద్రీనీవా ప్రాజెక్టును నేటికీ పూర్తి చేయలేదన్నారు. పాలకులు మారుతున్నా ప్రభుత్వాలు మారుతున్నా హంద్రీనీవా ప్రాజెక్టు నేటికీ అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం శ్రీశైలం డ్యాం నుంచి 127 టీఎంసీ వరద నీరు సముద్రం పాలవుతున్నాయన్నారు. కేవలం 40 టిఎంసిల నీటి కోసం రూ. 80 వేల కోట్లు వెచ్చించి, ప్రాజెక్టులు తెరపైకి తీసుకురావడం వెనక ఆంతర్యం ఏమిటి అన్నారు. ఒక్క హంద్రీనీవా కాకుండా రాయలసీమలో అన్ని ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక జీవోను తీసుకొని వచ్చి శ్రీశైలం ప్రాజెక్టు 854 అడుగుల నుంచి 834 అడుగులకు తగ్గించారన్నారు. దీనివల్ల రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులపై ప్రభావం పడిందన్నారు. ప్రాజెక్టును రూపొందించిన సమయంలో 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రారంభించారని అయితే నేటికీ 15 క్యూసెక్కుల నీటి సామర్థ్యమే ఉందని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 1.05 కోట్లు ఖర్చు చేశారనిఅయితే ఇందులో రాయలసీమకు వెచ్చించి ఖర్చు చేసింది కేవలం రూ.15 వేల కోట్లు మాత్రమే అని అన్నారు. రాష్ట్రంలో 45 శాతం భూభాగం ఉన్న ప్రాంతం రాయలసీమ అన్నారు. 55 శాతం భూభాగం ఉన్న సర్కారు జిల్లాలకు రూ 90 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. సర్కారు జిల్లాల్లో గోదావరి నది జలాలు పుష్కలంగా ప్రవహిస్తున్న ఈ ప్రాంతంలో ఇంత ఖర్చు చేయాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. ప్రస్తుతం గొల్లపల్లి రిజర్వాయర్ లో పూర్తిస్థాయిలో నీరు ఉందని అయితే మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులకు నీళ్ల మళ్లించాలంటే కాలువలను శుభ్రం చేసి, చిన్న చిన్న మరమ్మతులను పూర్తి చేయడానికి రూ. 1.50 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించినప్పటికీ నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతంలో హిందూపురం శాసనసభ్యులుగా ఉన్న బాలకృష్ణ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అని, పెనుగొండ నియోజకవర్గానికి మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. ఇక మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు ఉన్నారన్నారు. ఈ ముగ్గురు ఈ విషయంపై ఒక్కసారి కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.



2017లో జలవనరుల శాఖ రూపొందించిన నదుల అనుసందానం ప్రాజెక్టు రూపాన్ని చూపిస్తున్న నాయకులు

ఇప్పటికైనా మూడు నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హంద్రీనీవా కాలువలో పూడికతీత పనులను పూర్తి చేయించి, చెరువులకు నీరు మళ్లించాలన్నారు. దీంతోపాటు 2009 లో వరదలు వచ్చిన సమయంలో శ్రీశైలం ప్రాజెక్టుకు గొయ్యిపడిందని ఇది మరమ్మతు చేయాలంటే రూ. 10 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు వేశారని అన్నారు. 16 సంవత్సరాలు అవుతున్న రూ. 10 కోట్లు విధులను ఈ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. వాటన్నింటిని వదిలేసి ఇంత భారీ ఖర్చుతో ఈ ప్రాజెక్టును హడావిగా తెరమీదకు ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. 2012లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 371జె 118 వ రాజ్యాంగ సవరణ చేసి రాయలసీమతో పాటు తెలంగాణకు ఆనుకుని ఉన్న కళ్యాణ కర్ణాటక జిల్లాలకు అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయితే కర్ణాటక రాష్ట్రం వారు అభివృద్ధి మండలి ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చేసుకున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ విషయంపై ఏ ఒక్కరు కూడా చర్చించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రాయలసీమ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేస్తూ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. దీంతోపాటు విభజన చట్టంలో వెనకబడిన జిల్లాల అభివృద్ధికి కేటాయించిన నిధులను తీసుకొని వచ్చి రాయలసీమ జిల్లాలను అభివృద్ధి చేయాలన్నారు. లేనిపక్షంలో జలసాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ వ్యాప్తంగా ప్రజా జాతను ఏర్పాటు చేసి సమస్యలను రైతులకు వివరించి, కనీస మద్దతు ధర కోసం పంజాబ్ రైతుల ఉద్యమ స్ఫూర్తితో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్ గంగిరెడ్డి, జలసాధన సమితి నాయకులు జమీల్, అమానుల్లా, ఉమర్ షారుఖ్ ఖాన్, శ్రీరాములు, ఆదినారాయణ, పరిగి నవీన్, తిప్పి స్వామి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అహుడా ప్లానింగ్ ఆఫీసర్ మహమ్మద్ ఇషాక్

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

2025 ప్రజాశక్తి క్యాలెండర్‌ను మేయర్ మహమ్మద్ వసీం సలీం తన ఛాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. అహుడా ప్లానింగ్ ఆఫీసర్ మహమ్మద్ ఇషాక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రజాశక్తి సిబ్బంది, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ నాయక్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.